క్లుప్తంగా

పాఠశాలకు సామగ్రి వితరణ



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్యాబ్ రూట్ ఫౌండేషన్ సభ్యులు పాఠశాలకు వివిధ రకాల సామగ్రి వితరణ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సర్పంచు నారాయణమ్మ ఆధ్వర్యంలో కంప్యూటర్, ప్రింటర్, 21 కుర్చీలు, 2 బీరువాలు, విద్యార్థులకు బెంచీలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, రవిశంకర్, పార్వతమ్మ, బీచుపల్లి ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది గోపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంను ఢీకొన్న కారు

ఎర్రవల్లిచౌరస్తా: జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న డీసీఎంను కారు ఢీ కొన్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కర్నూల్‌కు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కర్నూల్‌కు వస్తుండగా బోరవెల్లి స్టేజీ సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి ముందుగా వెళ్తున్న డీసీఎంను ఢీకొట్టింది. కారులో ఉన్న నలుగురు తేలికపాటి గాయాలతో బయపడ్డారని పేర్కొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ



కేటీదొడ్డి: మండలంలోని పాతపాలెంలో మైనార్టీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు సోమవారం సర్పంచ్ సూర్యప్రకాష్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు చక్రధర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకన్‌గౌడ్, కృష్ణ, నర్సింహులు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా గజేంద్రగౌడ్

శాంతినగర్: తెలుగునాడు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా శాంతినగర్‌కు చెందిన సురగాని గజేంద్రగౌడ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర కమిటీ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా శాంతినగర్‌కు చెందిన గజేంద్రగౌడ్‌ను రెండోసారి తెలుగునాడు కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని గజేంద్రగౌడ్ పేర్కొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు



మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. అమరవాయి, ఎల్కూరు, మల్దకల్, పెద్దొడ్డి, తాటికుంట గ్రామాల్లో పనులను ఏపీఓ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా వైద్యుల సలహాలు పాటించాలని పేర్కొన్నారు. జాబ్‌కార్డులు లేని కూలీలు దరఖాస్తు చేసుకుంటే కొత్త జాబ్‌కార్డులు అందించి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు

అలంపూర్: ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని నియోజక వర్గంలోని ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలతో పాటు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో ఉండవెల్లి మండలానికి చెందిన నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, జగదేవయ్య, లోకారెడ్డి, చంద్రారెడ్డి, రమణా రెడ్డి, మంజునాథ్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, సూర్య కాంతారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని పొగాకు కంపెనీ దగ్గర మునుగాల సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించారు. మహేష్, చంద్రాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం



మానవపాడులో కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మంద జగన్నాథం

మానవపాడు: పేదింటి ఆడపిల్లలకు ప్రభుత్వం అండగా ఉందని జెడ్పీచైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఢిల్లీలో అధికార ప్రతినిధి మంద జగన్నాథం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వారు చెక్కుల పంపిణీ చేశారు. మొత్తం 64 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎపీపీ సోమ్మన్నగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, చిన్నతిరుపతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆంజనేయులుగౌడ్, శేశిరెడ్డి, పర మేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట్రాములు, ఆర్ఐ రజానీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీ, మండల పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అబ్రహం పంపిణీ చేశారు. మున్సిపాలిటీ మండలంలోని 63 మంది లబ్ధిదారులకు రూ.63.7 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్‌నాయుడు, ఆర్ఐలు శ్రీవాణి, మద్దిలేటి, మున్సిపల్ చైర్మన్ మనోరమ, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, రాంప్రసాద్, అయ్యన్న పాల్గొన్నారు.

ఉండవెల్లి: సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 66 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రప్ప, ఎంపీపీ బీసమ్మ, వైస్ ఎంపీపీ దేవన్న, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు లోకేశ్వర్ రెడ్డి, సర్పంచులు మద్దమ్మ, శేషన్ గౌడ్, రేఖ, ఎంపీటీసీ సుంకన్న, చిన్న బాస్ మియ్యా, అజయ్, రఘు వీరారెడ్డి పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



బల్గెరలో బండలాగుతున్న వృషభరాజాలు

గట్టు: మండలంలోని బల్గెరలో దిబంగర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. సోమవారం జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడులు విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం, కొత్తకోటకు చెందిన రైతు డాక్టర్ గురునాథ్‌కు చెందిన వృషభరాజములు మొదటి స్థానంలో నిలిచి రూ.50 వేలను దక్కించుకున్నారు. ద్వితీయ బహుమతి అనంతపురం జిల్లా కిష్టాపురం గ్రామానికి చెందిన ఎం.నాగేశ్వర్‌రెడ్డి రూ.40 వేలు, తృతీయ బహుమతిని ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి రూ.30 వేలు, నాల్గో బహుమతి మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామానికి చెందిన రైతు లక్ష్మీనారాయణ వృషభరాజములు రూ.20 వేలు కైవసం చేసుకున్నారు. మొత్తం 7 జతల వృషభరాజాలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతిలు బహుమతులను అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రంగన్న (45) సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అబ్రహం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ కాశపోగు రాజు, మున్సిపల్ చైర్మన్ కరుణ, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ రవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి బండలాగులు పోటీలు

మానవపాడు: మండల కేంద్రంలో ఈదమ్మ దేవర సందర్భంగా మంగళవారం రాష్ట్ర స్థాయి వృషభ రాజాలు బండ లాగుడు పోటీలు నిర్వహిస్తునట్లు రైతు సంఘం అధ్యక్షుడు బీమేశ్వర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.00 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. పాలబండ్ల జతల పోటీలు బుధవారం ఉదయం 7.00 గంటలకు నిర్వహిస్తునట్లు తెలిపారు.

గర్భిణులు ఆకుకూరలు తీసుకోవాలి

మల్దకల్: గర్భిణులు, బాలింతలు తాజా ఆకుకూరలు తీసుకోవాలని డాక్టర్ స్వరూపరాణి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు ఆమె వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరుచుగా పాలు, గుడ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీధర్, సత్యమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతే ధ్యేయం



కమిటీ సభ్యులతో జిల్లా నాయకులు

శాంతినగర్: నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతే ధ్యేయమని ఆ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు భగీరథ వంశీ అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ ఆదినారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అలంపూర్ నియోజకవర్గ స్థాయి నాయీబ్రాహ్మణుల సంఘం సమావేశం నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లో క మ్యూ నిటీ హాల్ ఏర్పాటుకు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.

నియోజక వర్గ కమిటీ నియామకం

జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజోలి పెద్ద దస్తగిరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ సేవాసమితి, కళాకారుల సమితి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవాసమితి అధ్యక్షుడిగా అయిజ గోవిందు, ప్రధాన కార్యదర్శి శాంతినగర్ బ్యాండ్ ఆంజనేయులు, కోశాధికారి అమరవాయి మధుసూదన్‌లను ఎన్నుకున్నారు. కళాకారుల సంఘం అధ్యక్షుడుగా మానవపాడు నరసింహ, ప్రధాన కార్యదర్శి వావిలాల అజయ్, కోశాధికారిగా శాంతినగర్ అశోక్‌లు ఎన్నికయ్యారు.

ఆయుర్వేద ఔషధాలతో ఆరోగ్యం



హెల్త్ కిట్లు పంపిణీ చేస్తున్న సుధారాణి

అయిజ: సహజసిద్ధ ఔషధాలతో ఆరోగ్యం కలుగుతుందని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ సుధారాణి అన్నారు. సోమవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి విద్యార్థినులకు ఆయుష్ స్కూల్ హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. అదేవిధంగా ఆయుష్ హెల్త్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, రాగిలడ్లు అందజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆయూష్ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌డీడీ) డాక్టర్ వసంత్‌రావు ఆదేశాలమేరకు హెల్త్ కిట్ల పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు సహజసిద్ధంగా తయారు చేసిన ఆయుర్వేద, హోమియోపతి, యునానికి సంబంధించిన ఔషధాలతో కూడిన కిట్లను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆరోగ్యం, పౌష్టికాహారం, సంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, కేజీబీవీ ఎస్ఓ చెన్న బసమ్మ, సీఆర్‌టీలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తాగునీటికి కటకట



గట్టులో ట్యాంకర్ వద్ద క్యూలో పెట్టిన బిందెలు



మానవపాడులో..

గట్టు: మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో నాలుగుల రోజులుగా తాగునీరు సరఫరా చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరించపోవడం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా తల్లడిల్లారు. వాటర్ ప్లాంటు మరమ్మతు కారణంగా నీటి సరఫరాను అధికారులు నిలిపివేశారు. మండు టెండల్లో జనాలు వ్యవసాయ బావులు, బోర్ల దగ్గరకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణలు, గంగిమాన్‌దొడ్డిలో సర్పంచ్ నర్సమ్మ, ఉప సర్పంచు ఆంజనేయులు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

మానవపాడు: మండల కేంద్రంలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా లేకపోవడంతో ఆయా కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సర్పంచ్ హైమావతి ఆధ్వర్యంలో ఆయా వార్డులకు ట్యాంకర్ల ద్వారా రోజుకు 10 ట్రిప్పుల నీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో మంగళవారం ఈదమ్మ దేవర ఉండటంతో ప్రజలు నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ధరూరు: నిబంధనలు ప్రకారమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఏఓ శ్రీలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి డీలర్ నూతన యాప్ ప్రకారమే వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. అలాగే స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని, విధిగా ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారాములు, ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి



గట్టు: కనీస వేతనాలు ఇవ్వాలని సోమవారం వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు మండల మహిళా సమాఖ్య భవనం దగ్గర ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు ప్రకాష్ మాట్లాడుతూ పేదరికం నిర్మూలన సంస్థలో పని చేస్తున్న వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల మంది వీఓఏలు గ్రామ సంఘాల సహాయకులుగా 19 ఏళ్లుగా పని చేస్తున్నారని, వీరికి ప్రస్తుతం గౌరవ వేతనం రూ.3900 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత, రూ.10 లక్షల ప్రమాదబీమా అమలు చేయాలని కోరారు. అనంతరం ఏపీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు పాల్గొన్నారు.

చిత్రకళలో జాతీయ స్థాయిలో రాణించాలి

అమరచింత: పట్టణానికి చెందిన విద్యార్థిని నామాల ప్రవళిక చిత్రకళలో రాణిస్తూ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని సినీ నిర్మాత, చేనేత వస్త్రాల వ్యాపారి మహంకాళి శ్రీనివాసులు అన్నారు. విద్యార్థినీ ప్రవళిక తన చిత్రకళతో మహంకాళి శ్రీనివాసులు చిత్రపటాన్ని గీసి సోమవారం అందించారు. గతంలో ప్రవళిక ఎంతో మంది నాయకులు, జాతీయ నాయకుల చిత్రాలు వేసి రాష్ట్ర స్థాయిలో బహుమతులను అందుకోవడం అభినందనీయం అన్నారు. చేనత కుటుంబంలో పుట్టి విద్యలో రాణిస్తూ చిత్రకళలో తన ప్రతిభ కనబరుస్తున్న ప్రవళిక భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థి ప్రవళికను శాలువా, పూలమాలతో అభినందించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ పాల్గొన్నారు.

28 నుంచి నిరవధిక సమ్మె



అయిజలో ఎంపీడీఓ సాయిప్రకాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



మల్దకల్ ఎండీఓకు కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేస్తున్న జేపీ కార్యదర్శులు

అయిజ: ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రకాష్‌కు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని వివరించారు. నియామక ఉత్తర్వూలో మూడు సంవత్సరాల ప్రొబేషనరీ ఉందని, 2022 సంవత్సరంలో జీఓ నంబర్ 26తో ప్రభుత్వం మరో సంవత్సరం పొడగించిందని పేర్కొన్నారు. గ్రేడ్ 4 స్కేల్ ఇవ్వాలని, ఓపీఎస్‌లను కూడా పీఎస్‌లుగా పరిగణించి పే స్కేల్ ఇవ్వాలని, గ్రామ పంచాయతీలను గ్రేడ్‌లుగా విభజన చేయాలని, అర్హులైన వారికి బదిలీలు, ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు.

మల్దకల్: నాలుగేళ్లు పూర్తి చేసుకున్న కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. 317 జీఓలో నష్ట పోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు అయ్యపురెడ్డి, సరిత, హరిక, మారెప్ప పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న ప్రకాష్

రాజోళి: బాలల సంరక్షణ అందరి బాధ్యత అని బాలల సంరక్షణ విభాగం సభ్యుడు ప్రకాష్ అన్నారు. సోమవారం మండలంలోని ముండ్లదిన్నె అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తునట్లు తెలిస్తే 1098కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. చిన్నారులను పనుల్లో పెట్టుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, శోభారాణి, శిరోమణి, ఎస్ఎంసీ చైర్మన్ నాగేష్, శిరీష, పద్మ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

అయిజ: బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ పోలింగ్ బూత్‌లో స్వశక్తికరణ్ అభియాన్ సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై సభ్యులకు వివిధ బాధ్యతలు అప్పగించారు. పన్నా ప్రముఖ్ నిర్మాణం చేయించి, రాష్ట్రపతి ప్రసంగం చదివించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బీజేపీ పుంజుకుంటుందని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలంలోని బింగుదొడ్డిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ బూత్ స్వశక్తికరణ్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ కన్వీనర్ మెడికల్ తిరుమలరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, భీమసేనరావు, జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ శంకరయ్య, జిల్లా చేనేత కన్వీనర్ రామకృష్ణ, కో కన్వీనర్ శివన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, భగత్‌రెడ్డి పాల్గొన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని తనగలలో బీజేపీ స్వశక్తికరణ్ అభియాన్ కమిటీలను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో నాలుగు బూతు కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బుడమొర్సులో రెండు బూత్‌స్థాయి సభ్యుల నమోదు లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వశక్తికరణ్ అభియాన్ ఇన్‌చార్జ్ రంజిత్‌పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహలు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి



పెద్దపోతులపాడులో పాల్గొన్న వైద్య సిబ్బంది

మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడులో సోమవారం డాక్టర్ యాకుబ్‌బాషా ఆధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 145 మందికి కంటి పరీక్షలు చేయగా 6 మందికి అద్దాలు పంపిణీ చేశారు. ముగ్గురికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చంద్రన్న, శ్రావణి, లక్ష్మీనారాయణ, శారద, చిట్టెమ్మ, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని ఆరగిద్ద, చాగదోన గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. సోమవారం రెండు గ్రామాల్లో మొత్తం 302 మందికి కంటి పరీక్షలను నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఇందులో 18 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 16 మందికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, హెల్త్ సూపర్‌వైజర్ మక్బూద్, ఏఎన్ఎంలు రవేలా, ఈశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ఎస్సై వెంకటస్వామి

ఎర్రవల్లిచౌరస్తా: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదండాపురం ఎస్సై వెంకటస్వామి సూచించారు. సోమవారం ఇటిక్యాల మండలంలోని ధర్మవరంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్, పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, షీ టీమ్స్, డయల్ 100, పోలీస్ చట్టాలపై పాటలు, మాటల రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై వెంకటస్వామి మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే డయల్ 100కి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు, మహిళలు వేధింపులకు గురైతే షీ టీమ్ నంబర్లను 8712670312, 799313139 సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో షీ టీమ్, కళా బృందం సభ్యులు రాధమ్మ, రాంరెడ్డి, శేషన్న, కృష్ణ, రామాంజనేయులు, దివ్యవాణి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్



ఆత్మకూర్‌లో ఇఫ్తార్‌లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి



అమరచింతలో ఇఫ్తార్‌లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్

అమరచింత: ఆత్మకూర్ పట్టణంలోని పెద్ద మసీదులో సోమవారం ఉపవాస దీక్షాపరులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌ను ఏర్పాటు చేశారు. నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో దైవకార్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముస్లింలతో కలిసి పవిత్ర ప్రార్థనలో చేశారు. అనంతరం వారికి విందు ఏర్పాటు చేశారు. ఈమేరకు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లింలను అన్ని రంగాల్లో ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల కిష్టన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్‌గౌడ్, పట్టణ, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, పరమేశ్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు తులసీరాజ్, వినయ్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత పట్టణంలోని జామీయా మసీదులో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు, మహిళలకు టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్ కుమార్, శ్యాం, తౌఫిక్, పోసిరిగారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.